సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 19 మార్చి 2025 పేజీలు : 8

# మంచినీటి సరఫరా లేకపోవడంతో గ్రామస్తుల తీవ్ర ఇబ్బందులు

- పట్టించుకోని సంబంధిత శాఖఅధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శి
- ఖాళీ బకెట్లతో మహిళల నిరసన



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని సర్వారం గ్రామంలో మంచినీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామానికి చెందిన చామకూరి రామకృష్ణ, జవ్వాజి నాగరాజు,నార్ల గురవయ్య,పున్నమ్మ, సూరమ్మ, జానకమ్మలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచినీటి ఎద్దడిని నివారించాలని పలుమార్లు సంబంధితశాఖ అధికారులకు, పంచాయతీ కార్యదర్శికి విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రతిరోజు పనికి వెళ్లాలంటే నీటి కోసమే సమయం కేటాయించాల్సి వస్తుందన్నారు. వేసవికాలంలో మంచినీటిని సరఫరా చేసి కాపాడాలని మహిళలు బకెట్లతో నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు గ్రామంలో నెలకొనివున్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని వేడుకొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు పల్లె వెలుగు బస్సులు నడపాలి




గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గ రోడ్ల నిర్మాణం చేపట్టి, పల్లె వెలుగు బస్సులు నడిచే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బండ కవితకు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై ఆయన పార్టీ నాయకులతో కలసి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో పేదలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా, వృద్ధాప్య ఫించన్ల వంటి వాటికి దరఖాస్తులు పెట్టుకుని సంవత్సరం గడుస్తున్నా ప్రభుత్వం ఇంతవరకు పేదలకు ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో తుమ్మల సైదయ్య, సోమయ్య, భిక్షం,అర్జున్, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,సైదులు,శ్రీనివాస్,మట్టయ్య, వీరరాఘవయ్య, కిరణ్,మట్టయ్య,గురవయ్య, శ్రీను, ఖాజామియా,భిక్షమయ్య పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ఈ నెల 20వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే బిఆర్‌ఎస్ పార్టీ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేయనున్న మాజీ మంత్రి కేటీఆర్ పర్యటనను మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణానాయక్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డిలు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో వీరంరెడ్డి శంభిరెడ్డి, గుత్తికొండ ప్రమీలవెంకటరమణారెడ్డి, కీత జ్యోతిరామారావు, మాశెట్టి శ్రీహరి, రామ్‌సైదులు, కడియం వెంకటరెడ్డి,జ్యోతి గురవయ్య, గాలి రామకృష్ణ,భాస్కర్,సైదిరెడ్డి, మేకల శోభన్‌బాబు, బెక్కం విజయ్, బొలిశెట్టి సుధీర్,బచ్చలకూరి నాగశేఖర్,మామిడి వెంకటేశ్వర్లు, చామకూరి అంజి, రాజమౌళి, కీత నాగరాజు,బండ్ల గోపాల్,అస్గర్,నాగయ్య పాల్గొన్నారు.

# స్వర్ణ గిరిలో 3500 మంది భక్తులు నిత్యాన్న ప్రసాద స్వీకరణ



భువనగిరి మేజర్ న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.

సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.

5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.

ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.

ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.

ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.

ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.

ప్రతి రోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

సాయంత్రం 6:30 కు జగదేక సార్వభౌముడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.

తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.

స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ గా కాశెట్టి చంద్రమోహన్







శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చి 18)...... రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం రోజున శంకర్పల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్ పర్సన్ గా గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ గా కాశెట్టి చంద్రమోహన్ మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ పాలకవర్గం కూడా రైతుల కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ ర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రమోహన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. తమకు అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే యాదయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు సుశీల, సుధాకర్ రెడ్డి, యాదిరెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రశాంత్, శ్రీహరి, మల్లేశం, సర్తాజ్, కిషన్, చంద్రశేఖర్ రెడ్డి, సంతోష్, రవీందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, నాయకులు ప్రకాష్, గోపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, గోపాల్, పాండురంగారెడ్డి, రాజశేఖర్ రెడ్డి , శంకర్పల్లి మార్కెట్ కార్యదర్శి ఐశ్వర్య లక్ష్మి, జిల్లా మార్కెటింగ్ అధికారి మహమ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. ఏసిపి రమణ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## బిసి బిల్లుకు జై కొట్టిన రేవంతన్న..!



జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( మార్చి. 18): జిల్లేడు- చౌదరి గూడెం, కొందుర్గు మండలాల సింగిల్ విండో చేర్మేన్ చిట్టెం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ము లో కాని రాష్ట్రము లో నేడు చారిత్రాత్మక దినం అని ఆయన అన్నారు. బిసి లకు రిజర్వేషన్ కల్పించటం జరిగిందని ఇట్టి బిల్లును చట్ట సభల్లో ఆమోదం పొందడం బడుగు బలహీనర్గాలకు సామాజిక న్యాయం కేవలము కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్మవుతుందన్నారు నిరూపితమైంది అని ఆయన అన్నారు. బడుగు బలహీనర్గాల కోసము మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారు అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కి చేదోడు వాదోడుగా మనడైనమిక్ ప్రభుత్వ రంగాల సంస్థల చైర్మన్ షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లు శేంక రు నియోజక వర్గ అభి వృద్ధ ఏ లక్షాంగ కష్టపడుతున్నా రని సింగిల్ విండో చేట్మమెన్ చిట్టెం దామోదర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమములో తూంపల్లి రాంచందర్. ఎక్స్ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి. చెన్నయ్య. పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ను పరామర్శించిన పామేన భీమ్ భారత్





షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 18 ) :షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మరియు గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అమ్మగారు జయమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి భౌతిక కాయానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ మరియు వీరితో పాటుగా పాల్గొన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు , మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య , జిల్లా సెక్రటరీ భార్గవ్ రామ్ , యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి , బిక్షపతి , సర్దార్ నగర్ మార్కెట్ డైరెక్టర్ నర్సింలు ,మహమ్మద్, ముజ్జు, జాంగిరి, మల్లేష్, నర్సింలు గౌడ్, మల్లేష్, ఆకాష్ రెడ్డి, చికుర్తి శ్రీకాంత్, శివారెడ్డి, మరియు హైతాబాద్ గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు పేరు తీయడాన్ని ఖండిస్తున్నాం...



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 18)ః తెలుగు వారి కోసం పోరాటం చేసి తెలుగు రాష్ట్రా కళను సాకారం చేసిన పొట్టి శ్రీరాములు పేరును ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగు యూనివర్సిటికి పొట్టి శ్రీరాములు పేరు ప్రతిపాదించగా ఆ పేరును ఇప్పుడు సువరం ప్రతాపరెడ్డి పేరుగా మార్చడాన్ని ఖండిస్తున్నామని ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా రాని ఇబ్బంది ఇప్పుడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ఎందుకు అని సురవరం ప్రతాప్రెడ్డిపై మాకెంతో గౌరవం ఉందని కాని ఆర్యవైశ్యులు అయిన పొట్టి శ్రీరాములు పేరును తీరి ఆర్యవైశ్యులను అవమానించడం సరైనది కాదని ఆయన అన్నారు. ప్రతాప రెడ్డి పేరును ఇంకా దేనికైనా పెట్టాని పొట్టి శ్రీరాములు పేరును మార్చొద ని ఆయన కొరారు.

## బీసీ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలపడం హర్షణీయం

**– బీజేఎంసీ బీసీ సెల్ ప్రెసిడెంట్ అంకం శ్రీనివాస్**



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 18): కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లు అసెంబ్లీలో ఆమోదించి చరిత్ర సృష్టించిందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీసీ సెల్ ప్రెసిడెంట్ అంకం శ్రీనివాస్ నేత అన్నారు. అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి అందరి సభ్యుల మద్దతు కూడగట్టి విజయం సాధించిందని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్రెడ్డిని బీసీలందరూ గుర్తుంచుకుంటారన్నారు. అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ బిల్లు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ చారిత్రాత్మకమైన నిర్ణయంతో కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో పార్లమెంట్లో బిల్లు ఆమోదం పొందేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. బీసీలకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ అందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తారు విందు

**ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ దంపతులు**





బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 18): రంజాన్ మాసంలో ముస్లింలు నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని బడంగ్పేట్ మాజీ మేయర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ షరీఫ్ నగర్లో భారత్ జోడోయాత్ర మహమ్మద్ రియాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బడంగ్పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి దంపతులు పాల్గొన్నారు. అదేవిధంగా సుల్తాన్పూర్ గ్రామం మసీదులో జరిగిన ఇఫ్తార్ విందుకు కూడ హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని నిరుపేదలకు సహాయం చేయాలని వారి పవిత్ర గ్రంథంలో ఉన్నట్లు తెలియజేశారు. అల్లా ఆశీస్సులు వారిపై ఎల్లవేళలా ఉండాలని పారిజాత కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు, స్థానిక ముస్లింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగురింత దయాసాగర్ రెడ్డి, నాయకులు సామ భాస్కర్ రెడ్డి, సాయి,రియాసత్, ప్రవీణ్, రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దొంగల బీభత్సం



చేవెళ్ల, మేజర్న్యూస్(మార్చి 18)ః చేవెళ్ల మండలం సింగప్పగూడ, రామన్నగూడ గ్రామాల్లో దొంగలు బీభత్సం సృష్టించారు. సోమవారం రాత్రి తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేసుకుని నగదు చోరికి పాల్పడ్డారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.... సింగప్పగూడ గ్రామానికి చెందిన ములుగు శేఖర్రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి శంషాబాద్కు వెళ్లగా, కుమ్మరి మహేందర కిచెన్కు తాళం వేసి పక్కా గదిలో నివాసం ఉన్నారు. అర్ధరాత్రి సమయంలో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు మస్కులు వేసుకుని కత్తులు, కర్రలు వెంట పట్టుకుని చోరికి వచ్చారు. తాళం వేసిన ఇండ్లను గుర్తించి వాటి పక్కనే ఉన్న ఇండ్లకు గొల్లెం పెట్టి చోరీ చేశారు. శేఖర్రెడ్డి ఇంట్లోని బీరువాలో దొరికిన 9,000 నగదును, మహేందర్రెడ్డి బియ్యం డబ్బాలో దాచిన రూ.10వేలు తీసుకెళ్లారు. రామన్నగూడ గ్రామానికి చెందిన షఫీ బైక్ను ఎత్తుకెళ్లారు. మస్కు వేసుకుని దొంగలు బీభత్సం సృష్టించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.

## బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రాములు గౌడ్



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చి 18) బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా బసగళ్ల రాములు గౌడ్ నియమితులయ్యారు. గతంలో ఎలివర్తి గ్రామ ఎంపీటీసీగా, మండల బిజెపి అధ్యక్షుడిగా ఆయన పని చేశారు. మంగళవారం రోజున మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం నూతనంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమితుడైన రాములు గౌడ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్రి ఇండియా, ఐఐటిటి నిఫ్ ఐఐటీ తిరుపతిలో జియోస్పేషియల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్



జూబ్లీహిల్స్,మేజర్ న్యూస్ : 2025 మార్చి 17న ఐఐటీ తిరుపతిలో ప్రధాన అతిథి ప్రొఫెసర్ అభయ్ కరండికర్ (డీఎస్టీ కార్యదర్శి), ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ (డైరెక్టర్, ఐఐటీ తిరుపతి), మరియు ఎస్రి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అజేంద్ర కుమార్ సమక్షంలో కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సహకారం భూవ్యవస్థాపన, పట్టణ ప్రణాళిక, రవాణా, మరియు డ్రోన్ ఆధారిత జియోస్పేషియల్ అనలిటిక్స్‌లో కీలక అభివృద్ధులను సాధించడానికి దోహదపడగలదని భావిస్తున్నారు. ప్రొఫెసర్ అభయ్ కరండికర్ మాట్లాడుతూ, దేశంలో నైపుణ్యంగా ఉన్న జియోస్పేషియల్ వర్క్‌ఫోర్స్‌ను నిర్మించడానికి అకాడమియా మరియు పరిశ్రమ మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం చాలా అవసరం. ఐఐటీ తిరుపతిలోని కేంద్రం వంటి కార్యక్రమాలు విద్యార్థులకు సరైన నైపుణ్యాలను అందించి మెరుగైన ఉద్యోగ అవకాశాలను కల్పించడమే కాకుండా, భౌగోళిక సమాచారాన్ని పొందటానికి మరియు దేశ సమస్యలను పరిష్కరించగల పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో వారికి సహాయపడతాయి" అని తెలిపారు.

ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ, "ఐఐటీ తిరుపతిలో ఈ కేంద్రాన్ని స్థాపించడంలో ఎస్రి ఇండియాతో సహకరించడంపై మాకు ఎంతో ఆనందం. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, నిపుణులు అత్యాధునిక జియోస్పేషియల్ టెక్నాలజీలకు ప్రాప్యత పొందగలరు, ఆవిష్కరణకు ప్రేరణనిచ్చి వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కొంటుంది. ప్రత్యేక శిక్షణ మరియు బలమైన పరిశ్రమ-అకాడమియా అనుసంధానాల ద్వారా, టెక్నాలజీ మరియు ఆర్థిక పురోగతికి తోడ్పడగల కొత్త తరానికి నైపుణ్యాలు అందించడమే మా లక్ష్యం" అని అన్నారు.

శ్రీ అజేంద్ర కుమార్, "కేంద్రం ద్వారా కొత్త తరంలోని జియోస్పేషియల్ నిపుణులను అభివృద్ధి చేయడం మా లక్ష్యం. ఉపగ్రహ, డ్రోన్ డేటా, %ూ×/మీ% సమీకరణం, మరియు ఆధునిక విశ్లేషణలతో సహా జియోస్పేషియల్ టెక్నాలజీల పురోగతితో, ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు నిపుణులకు అత్యాధునిక %+×ూ% నైపుణ్యాలను అందించగలదు. ఈ నైపుణ్యాలు పరిశ్రమలలో ఆవిష్కరణలను నడిపించడమే కాకుండా విస్తృతమైన ఉద్యోగ అవకాశాలను అందిస్తాయి. నైపుణ్యంగా ఉన్న %షశీతీనిటశీతీషివ% నిర్మించడంలో ఇది కీలకమైన అడుగు" అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పరిశ్రమ భాగస్వామ్యాలు, స్టార్టప్ అభివృద్ధి, మరియు ఆధునిక పరిశోధనలపై చర్చ జరిగింది. జియోస్పేషియల్ టెక్నాలజీలలో పనిచేస్తున్న స్టార్టప్‌లు తమ ఆవిష్కరణలను ప్రదర్శించాయి.

# బీసీల బడ్జెట్ పై కాంగ్రెస్ హామీలకు కట్టుబడి ఉండాలి

**నేషనల్ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ విజ్ఞప్తి**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల బడ్జెట్ కేటాయింపులపై హామీలకు కట్టుబడి ఉండాలని నేషనల్ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆయన మీడియాతో మాట్లాడారు. త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో బీసీలకు కనీసం రూ. 20 వేల కోట్లు మరియు గత సంవత్సరం తగ్గించిన రూ. 11 వేల కోట్లు కలిపి రూ. 31 కోట్ల నిధులను కేటాయించాలని కోరారు. బడ్జెట్లో బీసీల వాటా 27 శాతానికి తగ్గకుండా ఉండాలని అన్నారు. ఏపీ రాష్ట్రంలో బీసీలకు బడ్జెట్లో 15% నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. విద్య, వైద్యములకు కేటాయింపులు మేనిఫెస్టోలో ప్రతిపాదించినట్లు ఉండాలని వెల్లడించారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన చెందారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి దేశానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. దీనికి కృషి చేసిన రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అఖిలపక్ష పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు గట్టి ప్రయత్నం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీసీలకు 10 ఏళ్లలో కేటాయించిన నిధులను ఆధారాలతో కూడిన పత్రాన్ని సమావేశంలో ప్రదర్శించారు.

# సోషల్ రెస్పాన్సిబిలిటీ ని ప్రతిభింబిస్తున్న" ధర్మ యుగం" పాట ఆవిష్కరణ

**- ఏస్ఫూర్తి విజేత పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ధర్మ యుగం పాట రూపకల్పన - ఏయాచత్వం రూపు మాపాలని ఉద్దేశంతో సందేశాత్మక పాట**

**- ఏబెగ్గర్స్, హెూం లెస్ పీపుల్ కోసం పని చేస్తున్న ఎన్జీవోస్, వివిధ రంగాల ప్రముఖులకు సన్మానం, అవార్డ్ ల తో సత్కారం**

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భిక్షాటన రహిత ప్రపంచాన్ని సాధించాలనే సందేశాన్ని తెలిపేలా ధర్మ యుగం పేరుతో సందేశాత్మక పాటను లాంచ్ చేశారు స్ఫూర్తి విజేత విద్యా సంస్థలు. హైద్రాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ వేదికగా ధర్మ యుగం, హ్యూమానిటీ బెగ్గర్ ఫ్రీ సిటీ ట్యాగ్ లైన్ తో సాంగ్ ను ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ప్రముఖ తెలుగు మ్యూజిక్ డైరెక్టర్, సింగర్ వందే మాతరం శ్రీనివాస్ సామాజిక బాధ్యతను చాటుకునేందుకు ఈ పాటను రూపొందించారన్నారు విజేత సంస్థల చైర్మన్. ఈ పాట ద్వారా సమాజంలో అందరు కలిస్తేనే, బెగ్గర్ ఫ్రీ సిటీ గా మార్చవచ్చు అన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల సామాజిక బాధ్యత గా చేస్తున్న కృషి గుర్తిస్తూ అవార్డ్స్ తో సత్కరించారు. అనాధలకు లాస్ట్ రైట్స్ నిర్వహిస్తున్న ఎన్ జీవో, భిక్షాటన రూపు మాపేందుకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్న డాక్టర్స్ ను అవార్డులతో సన్మానించారు. బెగ్గర్ ఫ్రీ సొసైటీ క్రియేట్ చేసేందుకు విజేత పూర్వ విద్యార్థులు కలిసి సమాజంలో అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. సోషల్ రెస్పాన్సిబిలిటీ ని ప్రదర్శిస్తున్న ధర్మ యుగం పాట ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటోంది.ప్రస్తుతం ఉన్న కలియుగంలో ధర్మాన్ని రక్షించినప్పుడే ఆ ధర్మం మనలను రక్షిస్తుందనే సందేశంతో విజేత పూర్వ విద్యార్థులు, పలు ఎన్జీవో సంస్థల ప్రతినిధులు అన్నారు. నగరాల్లో వివిధ రకాల అసమానతలకు గురైన, ఆర్థిక అవసరాల కోసం అనాధలుగా మారి చిల్డ్రన్, హెూం లెస్ సీనియర్



సిటిజన్స్, ట్రాఫికింగ్ ద్వారా ఎందరో మహిళలు భిక్షాటన లోకి బలవంతంగా వస్తున్నారన్నారు. యాచకత్వంలో మగ్గిపోయే వారిని రక్షించేదుంకు ప్రభుత్వాలు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నప్పటికి సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందు వచ్చి..యాచకత్వంలోకి నెట్టబడుతున్న వారిని తమ వంతు సాయంతో రక్షించాలన్నారు. అప్పుడే పూర్తి స్థాయిలో బిచ్చం అడుగుకుని బతికేవాళ్లు, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళను బలవంతగా బెగ్గర్ ఫ్రీ సిటీ ట్యాగ్ లైన్ తో సరికొత్త కాన్సెప్ట్ తో ప్రముఖ సింగర్, మ్యూజిక్ డైరెక్టర్ వందేమాతరం శ్రీనివాస్ సందేశాత్మక పాటను రూపొందించారు. ఈ పాటకు డైరెక్టర్ సుధీర్ వర్మ, ప్రొడ్యూసర్ బీహెచ్ . వీ. రామ కృష్ణ రాజు, పాటలో నటించిన నటుడు నంద కిషోర్ సాంగ్ లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బ్లాక్ బెల్ట్‌లో అవార్డు అందుకున్న చిన్నారి దాచెపల్లి త న్విత

**అవార్డు అందజేస్తు అభినందించిన సనీ నటుడు సుమన్**



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన కరాటే పోటీలలో రెండవ తరగతి చదువుతున్నదాచెపల్లి తన్విత బ్లాక్ బెల్ట్ అవార్డు అందుకుంది. పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటుడు సుమన్ చిన్నారి తన్వితకు అవార్డును ప్రధానం చేస్తు అభినందించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ చిన్న తనంలోనే బ్లాక్ బెల్ట్ అవార్డు పొందడం గొప్ప విషయమని కొనియాడారు. పట్టుదలతో సాధిస్తే ఏదైనా సాధ్యమేనని ప్రతి ఒక్కరు పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయం

**బిసి నాయకులు లగ్గోని శ్రీధర్‌గౌడ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో పకడ్బందీగా కుల గణన పూర్తి చేసి బిసిల జనాభా లెక్కను పక్కాగా తేల్చి బిసి కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల బిసి నాయకులు లగ్గోని శ్రీధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బిసి ల కోటాకు చట్ట బద్ధత కల్పిస్తు రాష్ట్ర శాసనసభలో బిల్లును ఆమోదించడం పట్ల లగ్గోని హర్షం వ్యక్తం చేస్తు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. రిజర్వేషన్ల ద్వారా వెనుకబడ్డ బిసిలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# క్రియాశీలక రాజకీయాల్లోకి దేవేందర్ గౌడ్ రావాలి-గౌనికాడి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : పూర్వ రాజ్యసభ సభ్యుడు, ఉమ్మడి ఏపీ మాజీ హోంశాఖామంత్రి ,బీసీ సాధికారత సంస్థ ఛైర్మెన్ తూళ్ళదేవేందర్ గౌడ్ 73వ జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. దేవేందర్‌గౌడ్ నివాసం తుక్కుగూడ గ్రామంలో దేవేందర్‌గౌడ్‌ను బీసీనేత గౌనికాడి యాదయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నేటి రాజకీయాల్లో దేవేందర్‌గౌడ్ అవసరం ఉందని, క్రియాశీలక రాజకీయాల్లోకి దేవేందర్‌గౌడ్ రావాలని గౌనికాడి ఆకాంక్షించారు.

# కుటుంబవ్యవస్థ పటిష్టంగా ఉండాలి! ః అంజనీ కుమారి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః భారతదేశం స్త్రీ స్వేచ్ఛగా బ్రతకడానికి కావాల్సినంత స్వేచ్ఛ ఇచ్చిందని, కానీ మహిళ స్వేచ్ఛగా జీవించలేకపోతుందని పివీపీ అంజనీకుమారి(సీఎస్‌సీ కోర్టు)పేర్కొన్నారు. శ్రీరాగరమ్య కల్చరల్ సోషల్ యాక్టివిటీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో 'వనితా నీకు వందనం'-మహిళాదినోత్సవాన్ని నిర్వహించారు. పీవీపీ అంజనీకుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలు సాధిస్తున్న విజయాల వెనుక పురుషులు ఉంటున్నారని ఇది గొప్ప మార్పు అని అంజనీ కుమారి అన్నారు. వేషధారణ, ఆలోచనల్లో సమన్వయం లోపించడం,కుటుంబవ్యవస్థ బలంగా లేకపోవడం , ఆధునిక జీవన శైలి మనుషుల్ని ఎవరికి వారే ఒంటరిగా బ్రతికేలా మార్చేస్తున్నాయనిఆమె ఆవేదన వ్యక చేసారు. సరైన నిర్ణయాలు, ధృడ సంకల్పాలు,పొరపాట్లను గుర్తించడం,సరిదిద్దుకోవడం ఆలోచనల్లో మార్పులు గొప్పజీవితాన్ని ఇస్తాయన్నారు. టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో మాదకద్రవ్యాలు, సెల్ ఫోన్‌కు ఎడిక్ట్ కావడం లాంటి సమస్యలు ఇబ్బందిపెడ్తున్నాయన్నారు ఢిల్లీనిర్భయ కేసు, శంషాబాద్ దుర్ఘటన, ఖమ్మంలోట్రైబల్ యువతిపై అత్యాచారం, ..ఘటనలు మావవీయతకు మచ్చలా ఉన్నాయన్నారు. మార్పుకోసం యువత ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శంకరనారాయణ, రమ్య, తిరుపతి, కవి నారాయణ స్వామి, నాట్యగురువులు పాల్గొన్నారు. బాలల నృత్యాలు అలరించాయి.

**నేటి నుంచి వనస్థలిపురం ఫేస్ - 4 స్విమ్మింగ్ పూల్ అందుబాటులోకి**

# కాలనీల వాసలు సద్వినియోగం చేసుకోవాలి

**బి.ఆర్.ఎస్ వనస్థలిపురం డివిజన్ అద్యక్షులు చింతల రవికుమార్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని వనస్థలిపురం ఫేస్ -4 లో ఉన్న స్విమ్మింగ్ పూల్ గత చలికాలం దృష్ట్యా మూసి వేశారని, ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభం అయిన దృష్ట్యా అట్టి స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభం చేయాలని కాలనీల వాసులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.

**CHANGE OF NAME**

I, **VEMIREDDY SRINIVASANARASIMHA REDDY** S/o. **VEMIREDDY VENKATESH-WARAREDDY,** R/o. H.No.4-7, Laxmipuram village, Yerrupalem Mandal, Khammam District, Telangana-507202, have changed my name from **VEEMIREEDY SRINIVASA NARASIMHA REDDY,** my father's name **VEEMIREDDY VENKATESWARA REDDY,** my mother's name **VEEMIREDDY SAROJINI,** my wife's name **VEEMIREDDY LAXMI JYOTHSNA** (Old Names) to my name **VEMIREDDY SRINIVASANARASIMHA REDDY,** my father's name **VEMIREDDY VENKATESHWARAREDDY,** my mother's name **VEMIREDDY SAROJINI,** my wife's name **VEMIREDDY LAKSHMI JYOTHSNA** (New Names) for all purposes.

# అగ్నిపాలవుతున్న అడవులు - పత్తాలేని అటవీశాఖ

## - వన్యప్రాణులు చస్తే గాని ప్రత్యక్షమవని అధికారులు




మర్రిగూడ మేజర్ న్యూస్: మర్రిగూడ మండలం చుట్టూ ఎత్తైన గుట్టలు విస్తరించి ఉన్నాయి. అడవుల చుట్టూ అటవీ శాఖ దిమ్మలతో కూడిన మార్కును కేటాయించి అటువైపు కన్నెత్తి చూడడంలేదన్న విషయం ప్రత్యక్షంగా కనిపిస్తోంది. గత వారం రోజుల క్రింద మర్రిగూడ మండలం నుంచి లక్ష్మాణపురం వెళ్లే దారిలో ఉన్న



గుట్టకు నిప్పులు అంటుకోగా అక్కడున్న రైతులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా గాని వారు పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది. శనివారం యరగండ్లపల్లి గుట్టపై నిప్పు అంటుకొని పొగలు వ్యాపించిన కానీ అధికారులు ఏమాత్రం చల్లించలేదంటే అటవీశాఖ అధికారులకు వారు చేస్తున్న డ్యూటీ పై ఎంత డెడికేషన్ ఉందో స్పష్టంగా కనిపిస్తుందని మండల వ్యాప్తంగా విమర్శలు జోరుగా ఉన్నాయి.

## మసీదు ప్రాంగణంలో మెండు దీపిక రెడ్డి మరమ్మత్తులు



మర్రిగూడ, మేజర్ న్యూస్: వట్టిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల మహిళ యువ నాయకురాలు మెండు దీపికా రెడ్డి తన సొంత నిధులతో వట్టిపల్లి గ్రామంలో ఉన్న మసీదు వద్ద కాంక్రీట్ బెడ్డును ఆదివారం నిర్మించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ముస్లిం మత పెద్దలు దీపికా రెడ్డి ని కోరగా రాజగోపాల్ రెడ్డి గెలిచిన తర్వాత హామీని నిలబెట్టుకుంటానని చెప్పి ఆదివారం కాంక్రీట్ వేయించారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసినందుకు ముస్లిం మత పెద్దలు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. సలీం, జాంగిర్, అబ్బాస్, సల్మాన్, ఆసిఫ్, సర్దాం, యాసీన్, సిద్ధిక్, బషీర్ ,అభి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు మాజీ ఎంపీటీసీ ఆర్థిక సాయం



మర్రిగూడ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మేటీచందాపురం గ్రామపంచాయతీ పరిధిలో గిరి మారయ్య అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరిత నగేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహానికి పూల మాల వేసి అంత్య క్రియల నిమిత్తం 10000 రూపాయలు వారి కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమములో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు లపంగి భిక్షం దొడ్డి శ్రీను ,గిరి యాదయ్య ,గుయ్యని కృష్ణ గుయ్యని లింగయ్య గిల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ అధికారిగా సాహస్



మర్రిగూడ, మేజర్ న్యూస్: మండల నూతన వ్యవసాయ అధికారిగా సాహస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన హేమలత దేవరకొండ ఏ డి కార్యాలయంలో టెక్నికల్ వ్యవసాయ అధికారిగా తన ఒరిజినల్ పోస్టింగ్ కు వెళ్లిపోయారు. సాహస్ అంతకుముందు సూర్యపేట జిల్లాలో వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేస్తూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షల్లో మండల వ్యవసాయ అధికారిగా ఉద్యోగం సాధించి మర్రిగూడ మండలానికి తొలి పోస్టింగ్ గా విధుల్లో చేరారు.

## ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం





గుర్రంపోడ్ మేజర్ న్యూస్ : గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం గ్రామంలో మంగళవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం పాఠశాల హెచ్ఎం యాదయ్య, అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ అనుభవాలను ఉపాధ్యాయుల ద్వారా నేర్చుకున్న విషయాలను ఉపాధ్యాయుల పట్ల గౌరవం, క్రమశిక్షణతో మంచి విద్యభ్యాసాన్ని పొందినట్టు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా వ్రాయాలన్నారు. పరీక్షల్లో 100% ఫలితాలతో పాటు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి రెడ్డి, అశోక్ రెడ్డి, సైదయ్య, సునీలు, దస్తగిరి, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, మంజుల రేఖ, కమల, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



భువనగిరి మేజర్ న్యూస్ : టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజాభవన్ లో కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ జి చిన్నా రెడ్డిని కలసి శాలువా తో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ , ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాపకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గం ఎం ఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో భువనగిరి అభివృద్ధి కోసం చేస్తున్న కృషికి మీ వంతుగా కూడా మీ ప్రణాళిక సంఘం ద్వారా ఇంటిగ్రేటెడ్ స్కూల్ల కు ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎక్కువ నిదులు కేటాయించాలని ప్రమోద్ కుమార్ చిన్నారెడ్డిని కోరారు. టీపీసీసీ కార్యదర్శి కసుబ శ్రీనివాస్ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచమల్ల రమేష్ ఉన్నారు.

## చందా మహేందర్ గుప్తా ఆధ్వర్యంలో ఏక కాలిక ఎన్నికల సంస్కరణల కార్యాశాల




భువనగిరి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ చందా మహేందర్ గుప్తా అధ్యక్షతన భారతదేశంలో ఏక కాలిక ఎన్నికల సంస్కరణల కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ కె కృష్ణసాగర్ రావు గారు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక ద్వారా దేశ పురోగతి సాధిస్తుందని అన్నారు, ఎన్నికల ఖర్చు తగ్గుతుందని ప్రజాస్వామ్యం ఎన్నికల నోటిఫికేషన్ లేకుండా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆటంకాలు లేకుండా సత్వర అభివృద్ధి జరుగుతుందని అవినీతి లేని భారతం నిర్మించడం జరుగుతుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి తీసుకొచ్చారు అన్ని తెలిపారు, కావున ప్రజల్లోకి విస్తృతంగా తీసుక వెళ్లాలని పిలుపునిచ్చారు, ఈ దేశ ప్రధాని తీసుకున్న అన్ని కూడా మంచి ఫలితాలు లభించాయి ఇది కూడా అలాగే మంచి ఫలితం ఇస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ అన్ని మండలాలలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యశాల నిర్వహించి ప్రజల్లోకి అవగాహన కల్పించాలి అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఇండక్షన్ జిల్లా కోకన్వీనర్ పిసారి తిరుమల్ రెడ్డి, ముచ్చల సాయి కిరణ్, బిజెపి నాయకులు పాశం భాస్కర్, గూడూరు నారాయణరెడ్డి, పోతంశెట్టి రవీందర్, సిఎన్ రెడ్డి దాసరి మల్లేశం, కర్నాటి ధనుంజయ్, ఎలె చంద్రశేఖర్, మాయ దశరథ, పట్నం శ్రీనివాస్, నీలం రమేష్, కోళ్ల బిక్షపతి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, వైజయంతి, మహేశ్వరి, యట పెంటయ్య, కందురి అచ్చయ్య ,పట్నం కపిల్, కస్తూరి మాధురి, ఫకీర్ రాజేందర్ రెడ్డి, దశరథ, సురేష్ రెడ్డి, వినోద్, శ్రీధర్ రెడ్డి, రమేష్, కృష్ణ, గంగేష్ ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ మునుగోడు మండల నూతన కమిటీ ఎన్నిక



మునుగోడు,మేజర్ న్యూస్: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 9వ మహాసభలు ముగింపు సందర్భంగా మునుగోడు మండలం డివైఎఫ్ఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షునిగా బొడ్డుపల్లి నరేష్, మండల ప్రధాన కార్యదర్శిగా యాసరాని వంశీకృష్ణలు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కట్ట వెంకన్న, యాట వంశీ, చినగొని గణేష్, చరణ్,సహాయక కార్యదర్శులుగా ఎర్ర మహేందర్, పరసగోని లింగస్వామి, యాట శ్రీకాంత్ లతోపాటు మరో 8 మందినీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన బొడ్డుపల్లి నరేష్,యాసరని వంశీకృష్ణ లు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ మునుగోడు మండలంలో స్థానిక, యువజన, విద్యా సమస్యలే ఎజెండాగా పని చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. రానున్న కాలంలో సమస్యలే పరిష్కారంగా మా యొక్క పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.మా ఎన్నికకు సహకరించిన ప్రతి నాయకునికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు సామాజిక తనిఖీ

కనగల్,మేజర్న్యూస్ః ఎంఎన్ఆర్ఈజీఎస్ సామాజిక తనిఖీని మండల పరిషత్ కార్యలయంలో బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జయరాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాది హామీ సిబ్బంది సకాలంలో హజరు కావాలని కోరారు.

## నాగులకుంటను సుందరీకరణం చేయాలి



చౌటుప్పల్,మేజర్‌న్యూస్‌ః పట్టణంలో గల నాగులకుంట చుట్టూ ఉన్న కంపచెట్లు తొలగించడంతో పాటు కుంటలోకి మురికి నీరు రాకుండా కాల్వద్వారా నీళ్లు మళ్ళించి సుందరీకరణ చేసి ఉదయాన్నే వాకింగ్ చేసుకునే విధంగా సిసిరోడ్లు ఏర్పాటు చేయాలని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు అవ్వారీ రామేశ్వరీ అన్నారు. మంగళశారం సిపిఎం ఆధ్వర్యంలో చేపడుతున్న పోరాబాట కార్యక్రమంలో భాగంగా 4,5,6,14,15,16 వార్డులలో తంగడపల్లి గ్రామంలో తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకుని సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో గోష్క కరుణాకర్,ఎం.డి పాషా, బండారు నరసింహా, బత్తుల దాసు,బావుండ్లపల్లి స్వామి,బొడ్డు అంజిరెడ్డి,ఎం.డి రేష్మా, బొడ్డు రాజు, తొర్పునూరి మల్లేశం,ఎం.డి జానీలు పాల్గొన్నారు.

## ఆలయ నూతన కార్యవర్గానికి సన్మానం



చౌటుప్పల్,మేజర్ న్యూస్‌ః స్థానిక శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మంగళవారం మాజీ 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ,అయ్యప్ప దేవాలయం చైర్మన్ కామిశెట్టి భాస్కర్‌లు సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ బొబ్బలి మురళీ, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్‌గుప్త, గుర్రం వెంకటేశం, వెన్నెల రవిగౌడ్, తూర్పాటి నరసింహాలను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తూర్పాటి శంకర్, భీమిడి మోహన్‌రెడ్డి, కాసోజు యాదయ్యాచారి, లింగాచారి, ఎల్లంకి యల్లయ్య, నర్సింహాచారి, మోహన్‌రెడ్డి, గోవర్ధనచారి, వెంకన్న, వెంకటేష్, జగన్, నారాయణచారి, అశోక్‌రెడ్డి, సుదర్శన్, మధు,అమర్,రాజు,యోగేష్,రాజు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం యాదవ్‌ను కలిసిని కురుమ సంఘం నాయకులు



బీబీనగర్,మేజర్,న్యూస్‌ః తెలంగాణ శాసనమండలి సభ్యునిగాఎమ్మెల్యే కోటాలో నూతనంగా ఎన్నికైన సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం యాదవ్‌ను గొర్రెలమేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు సోమ్ రమేష్ కురుమ ఆధ్వర్యంలో మండలంలోని కురుమ సంఘం నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయేధ్య యాదవ్,కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జాన సత్యనారాయణ,మంగ అశోక్,వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య,కురుమ సంఘం మండల అధ్యక్షుడు సోమ ముత్యాలు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు

కనగల్,మేజర్‌న్యూస్‌ః మండలంలోని ధర్వేశిపురం స్టేజీ వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపును బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి,ఈవో జల్లెపల్లి జయరామయ్య ఎండోమెంటు ఇన్‌స్పెక్టర్ సుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆలయ సిబ్బంది సకాలంలో హజరు కావాలని సూచించారు..

## బిఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టు



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్‌ః అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న స్థానిక బిఆర్‌ఎస్‌వి నాయకులను భద్రతా చర్యల్లో భాగంగా మంగళవారం మిర్యాలగూడ 2వ పట్టణ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి షోయబ్ మాట్లాడుతూ కళాశాల విద్యార్ధులకు ఫీజు రీయింబర్స్, స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వం ఇప్పటి వరకు విడుదల చేయలేదని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే మహిళలకు రూ.2500,విద్యార్ధులకు స్కూటీలు ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. అడుగడుగున అక్రమ అరెస్టులతో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు మహేష్‌నాయుడు, హరికృష్ణ,శ్రీధర్ పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



హుజూర్‌నగర్‌రూర ల్,మేజర్‌న్యూస్‌ః మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో వేంచేసియున్న ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ అర్చకులు నరసింహాచార్యులు, అన్వేష్ కుమారచార్యులు ఆంజనేయ స్వామివారికి మాన్యసూక్త మంత్రంతో అభిషేకం,సింధూరంతో అలంకరించిన నాగవల్లి దళాలతో సహస్త్రనామార్చన పూజలు నిర్వహించి స్వామివారికి అరటి పండ్లను,పులిహోర,దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు.ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం,భక్తులకు తీర్ధప్రసాదాలను పంపిణీ చేశారు.దేవాలయంలో నల్లగొండ జిల్లా సహాయ కమిషనర్ భాస్కర్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయించి ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌ః మండలంలోని సీతారాంపురం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగారాపు పాండు డిమాండ్ చే శారు.మంగళవారం ఆయన సీతారాంపురం గ్రామంలో గల అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముండ్ల కంచెలు మొలసి మాలమూత్రాలకు నిలయంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఉన్నాయన్నారు.పేదల కొరకై గత 20 సంవత్సరాల క్రితం మూడెకరాల భూమిని పేదల ఇండ్ల నిర్మాణం కొరకు కొనుగోలు చేశారన్నారు. 2017లో ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు డబుల్‌బెడ్ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు.డబుల్‌బెడ్ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టి అర్హత కలిగిన పేదవారినికి ఇవ్వాలన్నారు. పేద ప్రజలను కలుపుకుని డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో నెలకొన్న సమస్యలు పూర్తి అయ్యేంత వరకు సమరశీల పోరాటాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను,తంగెళ్ల వెంకటచంద్ర,చందాల భిక్షం, మాడూరి నరసింహాచారి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, వెల్లంశెట్టి వీరస్వామి పాల్గొన్నారు.

## దేవాలయాల్లో హుండి ఆదాయం లెక్కింపు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌ః పట్టణంలో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ పార్వతీ భీమలింగేశ్వరస్వామి దేవాలయాల్లో హుండీల ఆదాయాన్ని గోపాలపురం ఆంజనేయ స్వామి ఆలయ ఈవో టి.వి చలపతి పర్యవేక్షణలో మంగళవారం లెక్కించినట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. సీతారామచంద్రస్వామి దేవాలయంలో 12 నెలలకు గాను హుండి ఆదాయాన్ని లెక్కించగా రూ.53,535, శివాలయంలో 3 నెలల 15 రోజులకు గాను శివరాత్రి ఉత్సవాలు కలుపుకుని రూ.43,289లు వచ్చినట్లు తెలిపారు. హుండీల లెక్కింపు కార్యక్రమంలో స్థానాచార్యులు ముడుంబ వెంకట నర్సింహాచార్యులు, అర్చకులు నరగిరినాధుని నర్సింహాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు, కోట సూర్యప్రకాష్‌రావు, పొనుగుబాటి అశోక్, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, వంకాయల పద్మ, భారతమ్మ, రెంటల రవిశర్మ,,భక్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 8 నుండి 16 వరకు స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవాలు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌ః మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ శాల్మలీకంద ఆదివరాహా లక్ష్మీనృసింహా వేణుగోపాలస్వామి దేవాలయంలో ఈనెల 8 నుండి 16వ తేదీ వరకు స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మణ్‌రావు తెలిపారు. మంగళవారం తిరుకళ్యాణ మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ నెల 12 న స్వామివారికి ఎదుర్కొళ్లు, కళ్యాణ మహోత్సవము జరుగుతుందన్నారు. తిరుకళ్యాణ మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య,ధర్మకర్తలు అంజయ్య,హరీష్‌కుమార్,నరసింహారావు,కృష్ణప్రసాద్ హనుమంతరావు,కవిత,ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్‌ః పట్టణంలోని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయంలో సిఎం సహాయనిధి నుండి మంజూరైన సిఎం సహాయనిధి చెక్కులను అడవిదేవుపల్లి మండలానికి చెందిన లబ్ధిదారులకు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు రమావత్ బాలునాయక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు, లీగల్ సెల్ చైర్మన్ కంచుకొమ్ముల శ్రీనివాస్, గుండా శ్రీనివాస్, బంగారునాయక్, కుర్ర బాలునాయక్, తులస్యనాయక్, బిఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## రాజీవ్ వికాస పథకం యువత సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాజు



మహేశ్వరం,మేజర్ న్యూస్ (మార్చి18): రాజీవ్ వికాస పథకం యువత సద్వానియోగం చేసుకోవాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో హర్షనీయం అని యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గొల్లూరి అన్నారు.మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ...యువత కోసం రాజీవ్ యువ వికాసం స్కీం రూ.4 లక్షలు.. రూపాయల కొరకు అందరూ అప్లై చేసుకోగలరని కోరుతున్నాను. తెలంగాణలోని యువత కోసం రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త పథకాన్ని ప్రారంభించారు సుమారు రూ. 6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పేరుతో ఈ పథకాన్ని మార్చి 17న ప్రారంభించారు. ఈ పథకం కింద.. సుమారు 5 లక్షల మంది నిరుద్యోగులకు లబ్ది చేకూరనుంది రాష్ట్ర ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత నిరుద్యోగ యువకులకు ఈ పథకం క్రింద 4 లక్షల రూపాయల ఇవ్వనుంది ప్రతి ఒక్క నిరుద్యోగ యువకులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారని అన్నారు.. లోన్ మొత్తాన్ని బట్టి 60 నుంచి 80 శాతం వరకు ప్రభుత్వమే సబ్సిడీ వస్తుంది. ఈ పథకం ద్వారా తెలంగాణవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారని పేర్కొన్నారు. పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించినందుకు నిరుద్యోగుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## మాలల పట్ల పక్షపాత వైకరిని వీడాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 18): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలల పట్ల పక్షపాత వైకరిని వీడాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ మండిపడ్డారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... ఎస్సీ కులగణన 2025 జనాభా లెక్కల ప్రకారం కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 2011జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణ చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణ వల్ల ఎస్సీల్లోని బలమైన విభజన రేఖ ఏర్పడుతుందన్నారు. ఎస్సీ కులాల్లో తీవ్ర ద్వేషాన్ని, అనైకతను పెంపొందిస్తుందన్నారు. మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేధన వ్యక్తం చేశారు. మాలలను మనువాదులు, ద్రోహులు, సామాజిక స్మగ్లర్లుగా చిత్రీకరించి సమాజం ముందు దోషులుగా నిలబెట్టేలానే కుట్రలను మాల సమాజం తిప్పికొట్టేందుకు సమరశీల పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తమ ఉనికిని కోల్పోతున్న మాలలు మౌనం వహించడం, మాలల ఆస్తిత్వానికే ప్రమాదం అన్నారు. ఇప్పటికైన మాల ప్రజలంతా మౌనం వీడి ఆస్తిత్వ పోరాటాలకు సిద్ధం కావాలని, వర్గీకరణ వల్ల మాలలకు జరిగే అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి నిరసనల ద్వారా తెలియజేయాలని సూచించారు.

### తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బ తీశారు

### –బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు శ్రీధర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 18): తెలుగు మాట్లాడే వారికి రాష్ట్ర ముండాలని కోరుకున్న మహానీయుడు పొట్టి శ్రీరాములు అని అలాంటి నాయకుడి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి తొలగించడం బాధకరమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు శ్రీధర్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టిశ్రీరాములు పేరును తొలగించడం ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బ తీసేలా ఉన్నాయని వాపోయారు. ఆర్య వైశ్యులను అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తి కాదంటూ పేరు మార్చామని చెబుతున్నారని, తెలంగాణలో తెలంగాణకు సంబంధం లేని ఎంతో మంది వ్యక్తుల పేర్లు మార్చే దైర్యం చేయగలరా అని ప్రశ్నించారు. పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తే వైశ్యుల నుంచి ఎలాంటి ఇబ్బంది ఉండదనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకుందని మండిపడ్డారు. అంతేకాకుండా తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించారని, తాము ఈ విషయాన్ని తప్పు పట్టడం లేదని, కానీ మరో యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టాలని డిమాండ్ చేశారు.

## బిజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వెంకట్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 18) : బిజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మంచాల గ్రామానికి చెందిన వింజమూరి వెంకట్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అద్యక్షులు కిషన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ తన సేవలను గుర్తించి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. తన శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ పాఠశాల పేరు నిలబెట్టాలి..







మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 18): ప్రభుత్వ పాఠశాల పేరు నిలబెట్టాలని నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదొవ తరగతి చదువుకునే విద్యార్థులు వీడ్కోలు దినొత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు దేనిలోనూ తక్కువ కాదు అని నిరూపించుకునేందుకు ప్రతి ఒక్కరు కష్టపడి చదవి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కీర్తికి పెంచాలని అన్నారు. ప్రతి ఒక్కరు పదోవ తరగతి పరీక్షలు బాగా రాయాలని కొరారు. విద్యార్థులకు ఆర్థికంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే వారికి తగిన ఆర్థిక సాయం చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు తమ తమ స్కిట్‌ని, డాన్సులను వేసి అందరిని అలరించి ఉపాధ్యాయులకు, వారికి మధ్య ఉన్న అనుభందాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం బోజనం ఏర్పాట్లు చేసి అందరు సంతోషంగా వేడుకను జరుపుకొవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్‌లో మర్కెట్ కమిటి డైరెక్టర్ కుమార్, మాజీ సర్పంచ్ యాలల నరేష్, మాజీ కౌన్సిలర్ కావ్య శ్రీరాములు, బి. రవికాంత్‌రెడ్డి, గంగాధర్, మాజీ వార్డు మెంబర్, రాజేష్‌తో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుండి నేదునూరులో వేంకటేశ్వర స్వామీ బ్రహ్మోత్సవాలు

★ఐదు రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు ★బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 18): కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ అలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామీ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఘనంగా జరుగనున్నాయి. అయిదు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో భాగంగా 19 వ తేది బుధవారం విష్వక్సేరార్చన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, మత్సంగ్రహణం, అంకురార్పణ,, 20న గురువారం అభిషేకము, ధ్వజరోహణం, రాత్రికి గరుడసేవ, 21 వ తేది శుక్రవారం మధ్యాహ్నం 1 గంటలకు స్వామీ వారి కళ్యాణోత్సవం, రాత్రికి రథోత్సవం, 22 శనివారం ఉదయం 9 గంటలకు కుంకుమార్చన, 11 గంటలకు సామూహిక సత్యనారాయణ వ్రతాలు, 23వ తేది శనివారం పూర్ణహుతి, సప్తవర్ణాలతో కార్యక్రమాలు పూర్తి అవుతాయి. గ్రామ పెద్దలు, ప్రజల సహాకారంతో కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేయనున్నారని మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి తెలిపారు . స్వామీ వారి కల్యాణోత్సవంలో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామీ వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

## నిరీక్షణకు దక్కిన ఫలితం

### హస్టల్ వార్డెన్ ఉద్యోగానికి ఎంపికైన సీఆర్‌పీ



బొంరాస్‌పేట్, మార్చి 18 (మేజర్‌న్యూస్): దుద్యాల మండల కేంద్రానికి చెందిన మాసుల పద్మమ్మ, చిన్న సాయన్న కుమారుడు మాసుల శశివర్ధన్ హస్టల్ వార్డెన్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. గత 11 సంవత్సరాలుగా విద్యాశాఖలో సీఆర్‌పీగా విధులు నిర్వహిస్తున్న శశివర్ధన్ హస్టల్ వార్డెన్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో తల్లి దండ్రులు, గ్రామస్థులు అభినందించారు.


## అధికారంలో ఉన్నప్పుడు పొగడ్తలు... నేడు విమర్శలు

### మజ్లిస్ పాలనతో పాతబస్తీ ప్రజలు విసిగిపోయారు:షర్ఫుద్దీన్ హామేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 18):తెలంగాణాలో అధికారంలో వున్నా పదేండ్లలో బిఆర్ఎస్ పార్టీని, నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ ని దేశ్ కి నేత అని నిత్యం పొగడ్తలతో ముంచెత్తిన అక్బరుద్దీన్ ఓవైసి నేడు అసెంబ్లీ సాక్షిగా బిఆర్ఎస్ పార్టీ పై విమర్శలు చేయడం ఆయన ద్వంద్వ వైఖరికి, దిగజారుడుతనానికి నిదర్శనం అని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ. అక్బరుద్దీన్ ఓవైసీ తన ఆస్తులను రక్షించుకోవాడానికి అసెంబ్లీలో చేస్తున్న విన్యాసాలు చూసి పాత బస్తి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. గత ఆరు దశబ్దాల మజ్లిస్ పార్టీ కుటుంబ పాలనతో పాత బస్తి ప్రజలు విసిగిపోయారన్నారు. మజ్లిస్ పాలనతో పాత బస్తిలోని ముస్లింలు ఆర్థికంగా,విద్యాపరంగా వెనకబాటుకు గురైతే మరోపక్క ఓవైసి కుటుంబం ఆస్తులు వేల కోట్లకు ఎలా పెరిగాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.హైద్రాబాద్ నగరం నలు మూలల అభివృద్ధి సాధిస్తుంటే, మజ్లిస్ పార్టీ ప్రాతినిద్యంవహిస్తున్న పాత బస్తిలోని ఏడు నియోజకవర్గాల్లో కనీస వసతులు లేక ప్రజలు దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. తమ ఆస్తుల కోసం రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో వస్తే ఆ ప్రభుత్వంతో జతకట్టడం మజ్లిస్ కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. దేశంలో తమకంటూ ఒక మేనిఫెస్టో లేని ఏకైక పార్టీ మజ్లిస్ పార్టీ యేనని ఏద్దేవా చేశారు.

### మృతుడి కుటుంబానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 18):మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన చాట్ల వెంకటయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాద పడుతూ మంగళవారం ఉదయం మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి స్థానికులతో కలిసి వెంకటయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట గ్రామస్థులు కంబాలపల్లి జంగయ్య, ఎర్రం పెద్దయ్య, నాగిల్ల మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 18) : రాష్టంలో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని తెలిపారు. బీసీల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యంఅవుతుందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు ఒరగబెట్టింది ఏమిలేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడం హర్షణీయమని అన్నారు. బిసి బిల్లు ఆమోదానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి మండలికి , ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం గా నామకరణం చేసినందుకు కృతజ్ఞతలు

▶▶ తెలంగాణ ప్రభుత్వానికి, మద్దతు ఇచ్చిన ప్రతిపక్షాలకు ▶▶ కృషి చేసిన కమ్యూనిస్టు నేత సురవరం సుధాకర్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావులకు ▶▶ సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ అభివందనలు ▶▶ ప్రతాప రెడ్డి జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని, దాశరథి మాదిరిగా 'సురవరం ప్రతాప రెడ్డి పురస్కారాన్ని' ఇవ్వాలని విజ్ఞప్తి.



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :
తెలుగు సాహిత్య రంగంలో భావితరాలకు స్ఫూర్తిని ఇచ్చే విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ సుప్రసిద్ధ రచయిత, వైతాళికుడు "సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం"గా నామకరణం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, శాసనసభలో రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇచ్చిన ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్, తెలంగాణ సారస్వత పరిషత్, సురవరం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య కృషిని గుర్తించాలనే ప్రజలందరి ఆకాంక్షలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గుర్తించి, గౌరవించినందుకు ట్రస్ట్ అభినందనలు తెలియజేసింది. తెలుగు విశ్వవిద్యాలయానికి "సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం" గా నామకరణం చేసిన ప్రభుత్వం ప్రతి ఏడాది మే నెల 28వ తేదీన ప్రతాప రెడ్డి జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని, దాశరథి పేరుతో పురస్కారాన్ని అందజేస్తున్న మాదిరిగానే 'సురవరం ప్రతాపరెడ్డి పురస్కారాన్ని' కూడా ఇవ్వాలని ప్రభుత్వానికి ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టడం తెలంగాణ, తెలుగు భాష ఏకోన్ముకంగా మరింతగా వైభవోపేతం కావడానికి దోహదపడుతుందని ట్రస్ట్ పేర్కొన్నది. ఈ మేరకు బషీర్‌బాగ్, ప్రెస్ క్లబ్ లోని దేశోద్ధారక భవన్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, సంయుక్త కార్యదర్శి జె.చెన్నయ్య, ట్రస్టీలు సురవరం పుష్పలత, డాక్టర్ కృష్ణవర్ధన్ రెడ్డి, డాక్టర్ కొండా లక్ష్మీకాంత రెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యుజె) అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ట్రస్ట్ సభ్యులు, ప్రతాపరెడ్డి మనుమలు సురవరం అనిల్‌రెడ్డి, సురవరం కపిల్, సుధీర్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుతం తెలుగు సాహత్య, జర్నలిజం రంగాలలో విశేష సేవలు అందిస్తున్న వారికి అందజేస్తున్న ఒక అవార్డుతో పాటు ఈ రంగాలలో అధ్యయనం చేస్తున్న ప్రతిభావంతులకు ఒక స్కాలర్‌షిప్‌ను "సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం" తరపున ఇవ్వాలని ట్రస్ట్ భావిస్తున్నదని, దీనిపై ట్రస్ట్ కమిటీ త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు కేంద్ర సాహిత్య అకాడమీ ఆదేశాల మేరకు సురవరం ప్రతాప రెడ్డి జీవితం, సాహిత్య కృషిపై 'సురవరం ప్రతాప రెడ్డి వాచకం" పుస్తకాన్ని తాను రచించానని, అది ప్రచురణ కావాల్సి ఉందని వెల్లడించారు. ప్రతాప రెడ్డి రంచించిన 'ఆంధ్రుల సాంఘీక చరిత్ర'కు ప్రత్యామ్నాయ రచనలు నేటికీ లేవన్నారు. పుష్పలత మాట్లాడుతూ.. తెలుగు భాష మాట్లాడలేని పరిస్థితుల్లో తెలుగు జాతిని మేలుకొల్పేందుకు, తెలుగు సాహిత్య వికాసానికి సురవరం ప్రతాపరెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు. డాక్టర్ కృష్ణవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప రెడ్డి పేరు పెట్టడానికి కృషి చేసిన కమ్యూనిస్టు నేత సురవరం సుధాకర్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావులకు, సహకరించిన ఎంఎల్ఎలందరికీ ట్రస్ట్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ కొండా లక్ష్మీకాంత రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప రెడ్డి పేరు పెట్టాలనే ప్రతిపాదన దశాబ్దకాలంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో అది సాకారం కావడం హర్షణీయమన్నారు. కె.విరాహత్ అలీ మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప రెడ్డి నామకరణం చేయడం ఒక వ్యక్తికి కాకుండా తెలుగు సాహిత్య రంగానికి, తెలుగు జర్నలిజానికి, యావత్ సమాజానికి దక్కిన గౌరవమని, తద్వారా తెలంగాణ ఖ్యాతి విశ్వవ్యాప్తమైందన్నారు. జె.చెన్నయ్య మాట్లాడుతూ.. చీకటిలో మగ్గుతున్న తెలుగు ప్రజల స్వాభిమాన ప్రతీకగా ప్రతాప రెడ్డి నిలిచారని, తెలుగు యూనివర్సిటికి ఆయన పేరు పెట్టడం ద్వారా తెలుగు సాహిత్య రంగానికి స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారని పేర్కొన్నారు.

# మేడ్చల్ తాగు నీటి సమస్య పరిష్కారానికై చర్యలు తీసుకుంటానన్న కమిషనర్ బీజేపీ రాష్ట్ర నేతపాతూర



హైదరాబాద్ / మేజర్ న్యూస్ :గత నెల రోజులుగా సమయానికి మిషన్ భగీరథ నీళ్లు వదల కపోవడం, రోజుల తరబడి ప్రజలకు తాగు నీరు అందించలేక పోవడం కారణంగా మేడ్చల్ నగరంలో ప్రజలు తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, బీజేపీ రాష్ట్ర నాయకులు, పాతూరి సుధాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. తాగు నీటి సమస్య పరిస్కారాని కై మంగళవారం పాతూరి సుధాకర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, కానుగంటి వంశీ వంజరి జల మండలి కమిషనర్ ని కలిసి నిలదీయడం జరిగిందన్నారు. వెంటనే మేడ్చల్ నగరానికి నీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికగా పనిచేయాలని డిమాండ్ చేయడం జరిగిందని. ఈ సమస్యపై కమిషనర్ మాట్లాడుతూ, కీసర బ్రహ్మోత్సవాలు, యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల కారణంగా, మేడ్చల్ ప్రాంతానికి విడుదల చేయాల్సిన నీరు అక్కడికి మళ్ళించడం ద్వారా ఈ సమస్య ఏర్పడిందని, భగీరథ నీటి సప్లయ్ అధికారులను, జలమండలి అధికారులు సంప్రదిస్తున్నారని, రెండు మూడు రోజుల్లో నీటి సమస్య ఉండకుండా చూస్తామని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగిం దనారు. భారతీయ జనతా పార్టీ తరపున మిషన్ భగీరథ నీళ్లు రాకముందు, మేడ్చల్ నగరానికి బర్మాజిగూడ నుండి నీటిని సప్లయ్ చేస్తున్న నీటి పైప్ లైన్ వ్యవస్థను పునరుద్ధావించాలని ఈ సందర్భంగా కమిషనర్ విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ సూచనపై కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి ప్రత్యేక నిధులతో ఈ వ్యవస్థను పునరుద్ధరించి మేడ్చల్ నగరానికి శాశ్వతంగా నీటి సమస్య పరిష్కరించే విధంగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పాతూరి వెల్లడించారు.

## నాలా విస్తరణలో బాధితులకు నష్ట పరిహారం ఇవ్వాలి: కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని బాలసరస్వతి నగర్ లో నాలా పనుల నిమిత్తం విస్తరణలో ఇళ్ల స్థలాలు పోతున్న బాధితులకు వెంటనే నష్ట పరిహారం అందచేయాలని స్థానిక కార్పొరే టర్ శ్రవణ్ కోరారు. సోమవారం డీసీ.జి.రాజు అధ్యక్షతన మల్కాజిగిరి సర్కిల్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన హజరై వివిధ సమస్యలను అధి కారులు దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..బాలసరస్వతీనగర్ లో చేపట్టిన నాలా పనుల కోసం పలువురు ఇళ్లు స్థలాలు కోల్పో యారని, వారికి నష్టపరిహారం శాంక్షన్ అయినప్పటికీ, ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. మల్కాజిగిరి లోని పలువురు మాజీ సైనికు లకు ఆస్తి పన్ను మినహాయింపు రావడం లేదని కారణ మేమిటో తెలపాలని అడిగారు. అదే విధంగా భ్రమరాంబికా న గర్ లో సీసీ రోడ్డు, డ్రైనేజీ మరమ్మత్తు పై ఇచ్చిన ప్రతి పాదనలు వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ పనికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలాంబర్తి నుండి తీసుకున్న ఎండార్స్మెంట్ కాపీని, జోనల్ కమీషనర్ కి అందచేశానని కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ మహిళలు సమాజంలో తిరగవద్దా?

- న్యాయం జరగకపోతే అంబేద్కర్ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేస్తా
- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై డీసీపీ కి కార్పొరేటర్ సుజాతా నాయక్ ఫిర్యాదు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ పై ఎల్బీనగర్ ఎమ్మెల్యే డి సుధీర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఉదయం ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులతో కలిసి సుజాత నాయక్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఒక గిరిజన మహిళ వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ తీవ్ర పదజాలంతో దూషించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్టు చేయడంలో జాప్యం చేయడంపై డీసీపీ ని ప్రశ్నించారు. వెంటనే అరెస్టు చేయాలని... లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సుజాత నాయక్ మాట్లాడుతూ.. మాలాంటి ఎస్సీ ఎస్టీ మహిళలు సమాజంలో తిరుగవద్దా, రాజకీయాల్లోకి వస్తే ఇలా అవమానంతో హేళన చేస్తారా ? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆయన చేసిన వ్యాఖ్యలు, నన్ను నా కుటుంబాన్ని మానసిక వేదనకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన మహిళనైన నన్ను ఇంత అవమానంగా మాట్లాడడంపై వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసే అరెస్టు చేయకపోతే ఎల్బీనగర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరాహార దీక్ష దిగుతానని సుజాత నాయక్ హెచ్చరించారు. నా జోలికి వస్తే చెప్పుతో కొడతా అంటూ వ్యాఖ్యానించారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదం లభించడం హర్షనీయం

## సీఎం రేవంత్ రెడ్డికి బీసీలు : ఋణపడి ఉంటారు : వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదం లభించడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో బీసీ కులగణనను చేపట్టి, బీసీ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీలో ఆమోద ముద్ర పడటంతో సీఎం రేవంత్ రెడ్డి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. మంగళవారం ఆయన మౌలాలి లో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం శాసన సభలో పలు కీలక బిల్లులను ప్రవేశ పెట్టిందన్నారు. బీసీలకు విద్య, ఉద్యో గాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఒక బిల్లు, ఎస్సీ వర్గీకరణ, దేవాదాయ చట్ట సవరణపై బిల్లులను ప్రవేశ పెట్టడం హర్షనీ యమన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ వర్గీకరణ బిల్లు ను మంత్రి దామోదర రాజనర్సింహ, దేవాదా య చట్ట సవరణ బిల్లును మంత్రి కొండా సురే ఖ సభలో ప్రవేశ పెట్టడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధ తకు నిదర్శనమన్నారు. అసెంబ్లీ ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్ లో చేర్చి, పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించాలన్నారు. అప్పుడే బిజెపికి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి రుజువు అవుతుందన్నారు. కాగా ఈ బిల్లులకు సభ లో ఆమోదం లభించడం పట్ల బీసీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు.అదే విధంగా నిరుద్యోగులకు రాజీవ్ యువ వికా సం పథకం ద్వారా రూ 3 లక్షలు అందజేయ నుండటంతో నిరుద్యోగ యువత సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వరుసగా అన్ని హామీ లను అమలు చేస్తుండటంతో నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను, కేసీఆర్ నాయకత్వంలో గత 10 ఏళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను బేరీజు వేసుకున్న ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరు పట్ల ఎంతో సంతృప్తిని, సంతోషా న్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. సమైక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో మిగులు బడ్జెట్ తో, కేసీఆర్ కు తెలంగాణను అప్పగిస్తే, గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభు త్వం రాష్ట్ర ఖజనాను పూర్తిగా ఖాళీ చేసి, అప్పుల ఉబిలో కూరుకు పోయేలా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తాను ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీ పథకాలను విజయ వంతంగా అమలు చేస్తున్నారని కొనియాడా రు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అండగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నా రని, ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి వినోద్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పురానాపుల్ లో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్

## ప్రారంభించిన కార్పొరేటర్ సున్నం రాజమోహన్



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని పురానాపుల్ డివిజన్ లో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ జరిగింది. సోమవారంనాడు చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫెకర్ అలీ పర్యవేక్షణలో సాగిన ఈ కార్యక్రమాన్ని పురానాపుల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ను ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు అభిషేక్ రాజ్ సక్సేనా, ఎంఐఎం యాక్టీవ్ మెంబర్ అహ్మద్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# జడ్‌పిహెచ్‌ఎస్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌ః పట్టణంలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల హెచ్ఎం బట్టు మధు అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ కౌన్సిలర్లు కొణతం చిన వెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, పట్టణ ఎస్ఐ రవీందర్‌నాయక్,ఎంపిడివో శ్యామ్‌సుందర్‌రెడ్డి, మండల విద్యాధికారి సత్యనారాయణరెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు,తల్లిదండ్రులు ఆనందోత్సహాలతో జరపడం అభినందనీయ మన్నారు.సమగ్ర విద్య యొక్క ప్రాముఖ్యతను, భవిష్యత్తు నాయకులను రూపొందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో గొప్పదన్నారు. విద్యార్థులను మంత్రముగ్ధులను చేసే సాంస్కృతిక నాటక నృత్యాలు,బుర్రకథ ప్రదర్శన విద్యార్థులను, అహుతులను,తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వార్షికోత్సవంలో గడిచిన సంవత్సరంలో సాధించిన విజయాలను వేడుకగా జరుపుకోవడమే కాకుండా, భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలకు వేదికగా నిలిచింద న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు,రషీద్‌ఖాన్,జానకిరాములు, వెంకటేశ్వర రావు,నరసింహారావు,వాధవి,నాగవణి, వెంకటేశ్వర్లు,భానుమంతి,శ్రీనివాసరావు, శ్రీనివాస్‌రెడ్డి,బాలు,రామ్మూర్తి,యాదగిరి, నగేష్, లాలుసాహెబ్,విజయలక్ష్మి,సరస్వతీ,కొదమగండ్ల నగేష్,సాయి,చక్రవర్తి పాల్గొన్నారు.

# సిసిరోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌ః రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి సహాయ సహకారాలతో ఎమ్‌జిఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులు రూ.20 లక్షలతో సిసిరోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళవారం సీనియర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ రహీం శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రహీముద్దీన్,కృష్ణారావు, పెదపంగ అజయ్, ప్రవీణ్, సత్తార్,వెంకయ్య, చాంద్‌మియా, అజీద్,మామిడి శ్రీను, గోపి,సైదులు, వెంకటేశ్వర్లు, విజయ్,గఫార్,ఈశ్వర్,వెంకన్న పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ రజతోత్సవ వేడుకలకు వేలాదిగా తరలిరావాలి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌ః ఈ నెల 20వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బిఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవాల్లో బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు వేలాదిగా తరలిరావాలని బిఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజతోత్సవ వేడుకకు బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరమారావు హాజరు కానున్నారని తెలిపారు.

# ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డికి ఘనస్వాగతం పలికిన పీఆర్టీయూ కార్యకర్తలు



మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్‌ః ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలుపొందిన శ్రీపాల్‌రెడ్డి మంగళవారం కోదాడకు రావడంతో పిఆర్‌టియూ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి తమ్మరబండపాలెంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో పిఆర్టీయూ సంఘ అభివృద్ధికి, ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషి చేసిన పిఆర్టీయూ మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పొన్నగండ్ల భాస్కర్‌రెడ్డిని ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేష్,చింతలపాలెం మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మధుసూదన్‌రెడ్డి, కోటయ్య,అంకయ్య,పిఆర్టీయూ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పది విద్యార్థులు పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలి



చింతలపాలెం,మేజర్‌న్యూస్‌ః ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవతరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని బిఆర్‌ఎస్ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ నగేష్ రాథోడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని తమ్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బిఆర్‌ఎస్ మండల యువజన నాయకులు తోట శ్రవణ్‌తో కలసి పరీక్షా ఫ్యాడ్లు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వార్షిక పరీక్షల్లో చాలా బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. ఎటువంటి ఆందోళన చెందకుండా విద్యార్థులు పరీక్షలు బాగా వ్రాయాలన్నారు. జీవితంలో ఉన్నత స్థానం పొందాలంటే ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని శ్రవణ్ అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భూక్యా నాగునాయక్,కందిబండ సురేష్,కొమ్మనబోయిన నాగరాజు,నాగేంద్రబాబు, పాపారావు,చిట్టిబాబు, శేఖర్, గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్హులైన వారు విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



దామరచర్ల,మేజర్‌న్యూస్‌ః కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మండల ఉపాధ్యక్షుడు కూరాకుల ప్రభురావు, లొట్లపల్లి సాంబయ్య అందచేశారు.మంగళవారం మండలంలోని ఇర్కిగూడెం గ్రామానికి చెందిన సైదాచారి విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోవడంలో ఆయనకు వచ్చిన పనిసామాగ్రి కిట్టును వారు అందచేశారు. ఈ సందర్భంగా సైదాచారి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆలయ నూతన కార్యవర్గానికి సన్మానం



చౌటుప్పల్,మేజర్‌న్యూస్‌ః స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నూతన కార్యవర్గాన్ని బేడ బుడగ జంగాల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆలయ చైర్మన్ బొబ్బిమళ్ల మురళీ, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా,గుర్రం వెంకటేశం, వెన్నెల రవిగౌడ్, తూర్పాటి నరసింహాలను శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ముత్యాలమ్మ గుడి కమిటీ అధ్యక్షులు తూర్పాటి శంకర్,పస్తం యాదయ్య,కృష్ణ,దశరథ,రాంబాబు, కళ్యాణ్, సత్తయ్య,వెంకన్న పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేసిన చింతల సుదర్శన్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్‌ః మండలంలోని కొండమడుగు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి తన సొంత నిధుల ద్వారా పరీక్ష ప్యాడ్,జామెంట్రీ కిట్లను మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు 10వ తరగతి చాలా కీలకమైందని,మంచి మార్కులు సాధించి గ్రామానికి,పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు.అదేవిధంగా గత సంవత్సరం మాదిరిగా మండలంలో మొదటి ర్యాక్ సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి,ఏపిపిసి చైర్మన్ ఎరుకల నవ్య.కనకబోయిన రాజమల్లేష్,ఆరుముల్ల శ్రీకాంత్,చిన్నగాళ్ల అశోక్,గాండ్ల రవి,మేకల మహేష్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటి పాఠశాలలో చిన్నారులకు అడవి ప్రయాణంపై అవగాహన



చౌటుప్పల్,మేజర్‌న్యూస్‌ః పట్టణంలో గల ట్రినిటి పాఠశాలలో చిన్న పిల్లలకు అడవి ప్రయాణంపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రినిటి విద్యాసంస్థల డైరక్టర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జీని మంజుల మాట్లాడుతూ చిన్నారులకు చిన్నతనం లోనే అడవిలో ఉన్న జంతువుల పేర్లు చూడగానే గుర్తించగల మేధస్సు ఉంటుందన్నారు. అడవిలో ఉన్న వివిధ రకాల వృక్షాల ఉపయోగాలు గురించి పిల్లలకు తెలియజేశారు. ప్రకృతిని కాపాడాలని, నీటిని వృథా చేయవద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు,లోవకుమారి, స్వరూప ,సుమలత,భార్గవి పాల్గొన్నారు.